
ప్రజాశక్తి

శనివారం 27 జనవరి 2024 5 విజయనగరం



11 కెవి సబ్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గుంకలాం లే అవుట్‌లో ఏర్పాటు చేసిన 33/11 కెవి విద్యుత్తు ఉప కేంద్రాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంకలాం లేఔట్ లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను కల్పిస్తున్నట్లు చెప్పారు. 12వేల గృహాలకు అవసరమైన విద్యుత్ సౌకర్యాన్ని అందించేందుకు 33 కెవి లైన్లు, విద్యుత్ స్టేషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో 30 లక్షలకు పైగా ఇళ్లపట్టాలని పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పట్టణ ప్రాంత వాసులకు గుంకలాం, కొండకరకం, జమ్ము, సారిక, ప్రాంతాలలో సుమారు 20 వేల మందికి ఇళ్ల పట్టాలను అందించినట్లు చెప్పారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయం పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు, డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ ఎం లక్ష్మణరావు, డిఇ పి.హరిబాబు, ఎడిఇ కిరణ్ కుమార్, ఎఇఇ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గణతంత్ర వేడుకలు



మాట్లాడుతున్న కలెక్టర్

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- ఆకట్టుకున్న డాగ్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు
- అభివృద్ధిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాళ్లు

ప్రజాశక్తి-విజయనగరం ప్రతినిధి, కోట

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పెరేడ్ కమాండర్ టి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వివిధ దళాల పోలీసులు గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా ప్రగతిపై కలెక్టర్ సందేశాన్ని అందించారు. సాంస్కృతిక కార్యక్రమాల, శకటాల ప్రదర్శనను తిలకించి, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, నగర మేయర్ విజయలక్ష్మి, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి సాయి కళ్యాణ చక్రవర్తి, సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, ఎస్‌పి దీపిక, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్‌ఒ అనిత, ఆర్‌డిఒ సూర్యకళ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రతిబింబించేలా..

పలు శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా ప్రదర్శించిన శకటాలు ఆకర్షణీయంగా ఉన్నాయి. నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన శకటాన్ని పెరేడ్‌లో ప్రదర్శించారు. ఎడ్ల బండి పై ధాన్య రాశులను పోసి వ్యవసాయ శాఖ, డిఆర్‌డిఎ ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రదర్శిస్తూ శకటాలను ప్రదర్శించాయి. మిగతా శాఖలు కూడా తమ పరిధిలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించేలా శకటాలను ప్రదర్శించాయి.

ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల స్టాళ్లు

పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటయిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖలు లబ్ధిదారులకు రుణాల పంపిణీ కూడా నిర్వహించాయి. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్‌పి ఎం.దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితరులు ఆయా స్టాళ్లను సందర్శించి లబ్ధిదారులను యూనిట్లు, చెక్కులు అందజేశారు. డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో ఉన్నతి పథకంలో ఎస్‌సి లబ్ధిదారులకు ఆటోను పంపిణీ చేశారు. మెప్మా ఆధ్వర్యంలో ఆరు పట్టణ మహిళా సంఘాలకు రూ.20 లక్షలు, మరో 5 సంఘాలకు రూ.15 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కులను కలెక్టర్ అందజేశారు.



జెండా వందనం చేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపిక, జెసి అశోక్





ప్రథమ స్థానంలో నిలిచిన డిఆర్‌డిఎ శకటం

గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

దేశ భక్తిని, జాతీయభావాన్ని రగిల్చేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కొండవెలగాడ జెడ్‌పి హైస్కూల్, డెంకాడ ఎ.పి మోడల్ స్కూల్, చీపురుపల్లి బాల భవన్, విజయనగరం ఫోర్ట్ సిటీ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. బి.ఆర్.అంబేద్కర్ బాలయోగి గురుకులం చీపురుపల్లి, కొత్తవలస, నెల్లిమర్ల విద్యార్థులు ప్రదర్శించిన సంఘటన ఒక యజ్ఞం సమిధగా మన జీవనం నృత్యం వైవిధ్యంగా నిలిచింది. పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాగ్ షో ప్రత్యేక ఆకర్షణగా ఉండి ప్రేక్షకుల కరతాళ ధ్వనులను అందుకుంది. జామి కెజిబివి విద్యార్థుల ప్రదర్శనకు ప్రథమ బహుమతి లభించింది. ఫోర్ట్ సిటీ స్కూల్ వారికీ ద్వితీయ, చీపురుపల్లి బాలయోగి గురుకుల విద్యార్థులకు తృతీయ బహుమతులు లభించగా, డెంకాడ ఎ.పి మోడల్ స్కూల్ వారికి ప్రత్యేక బహుమతి లభించింది.



జాతీయ జెండాతో చిన్నారి

ఉత్తమ శకటంగా డిఆర్‌డిఎ

డిఆర్‌డిఎ ద్వారా అమలవుతున్న వైఎస్‌ఆర్ ఆసరా, వైఎస్‌ఆర్ పింఛన్, వైఎస్‌ఆర్ చేయూత తదితర సంక్షేమ పథకాలతో వైవిధ్యంగా ఏర్పాటు చేసిన శకటానికి ప్రథమ బహుమతి లభించింది. ఆర్‌డబ్ల్యుఎస్ శకటానికి ద్వితీయ బహుమతి లభించింది. ఎల్ఇడి స్క్రీన్ల పై ప్రదర్శించిన డిజిటల్ తరగతులు, బై జూస్ శిక్షణ తదితర అంశాలను ప్రదర్శించిన విద్యాశాఖకు తృతీయ బహుమతి లభించాయి.



దేశభక్తి గేయానికి విద్యార్థుల ప్రదర్శన



ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్య ప్రదర్శన



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

కాషాయీకరణ కాకుండా

విద్యను కాపాడుకుందాం

అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్‌ఎఫ్‌ఐ ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విద్యను కాషాయీకరణ కాకుండా కాపాడుకుందామని స్థానిక బాలాజీ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్ మాట్లాడుతూ దేశాన్ని సర్వసత్తాక , లౌకిక , గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకుని వాటిని ఆచరణలోకి తీసుకురావడంలో ప్రభుత్వాలు దారుణంగా విఫలం అయ్యాయని అన్నారు. ఎన్ఇపి విద్వేషకర విధానాన్ని తీసుకువచ్చి పూర్తిగా విద్యారంగాన్ని కాషాయికరణ చేస్తున్నారని , ఇదేనా అంబేద్కర్ ఆశయాలను సాధనకు కృషి చేయడం అంటూ దుయ్యబట్టారు. రోజురోజుకు దేశంలో మతోన్మాద దాడులు పెరుగుతున్నాయని, మైనార్టీలు ధైర్యంగా రోడ్ల మీద తిరిగే పరిస్థితి లేదని అన్నారు. విద్యా సంస్థలలో లౌకిక తత్వాన్ని పెంపొందించాలని, విద్యార్థులు అందరూ సోదరభావంతో మెలగాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న పాలక వర్గాలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రామ్మోహన్, సిహెచ్ పావని, జిల్లా అధ్యక్షులు డి.రాము, ఉపాధ్యక్షులు జె. రవికుమార్, ఎం. సౌమ్య, ఎం.వెంకీ, జిల్లా సహాయ కార్యదర్శులు పి.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు రాజు, సోమేష్, అర్జున్, నాయకులు సంధ్య , సుస్మిత, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి శాఖలో ఉద్యోగోన్నతులు

ప్రజాశక్తి-విజయనగరం

రహదారులు, భవనాల శాఖలో గత 20ఏళ్లగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగోన్నతుల సమస్య పరిష్కారమైంది. ఇందుకు చొరవ చూపిన ఆ శాఖ పర్యవేక్షక ఇంజినీర్ కె.విజయరత్నంకు ఆర్అండ్‌బి ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు బి.చంద్రశేఖర్, వై.అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఇద్దరు ఆఫీస్ అసిస్టెంట్‌లకు రికార్డ్ అసిస్టెంట్‌లుగా, ఒక రికార్డ్ అసిస్టెంట్‌కు సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఆ సంఘం ముద్రించిన 2024 టేబుల్ క్యాలెండరును ఎస్ఇ విజయరత్నం ఆవిష్కరించారు.

కమిషనర్లు బదిలీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్, బొబ్బిలి

జిల్లాలోని నగరపాలకసంస్థ, బొబ్బిలి, రాజాం, నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్లకు బదిలీ అయ్యింది. ఆయా స్థానాల్లో కొత్తవారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్త బదిలీల్లో భాగంగా వీరి బదిలీలు జరిగాయి. విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ గా ఎం.మల్లయ్య నాయుడు నియయమితులయ్యారు. ఇక్కడ కమిషనర్‌గా పని చేస్తున్న అర్.శ్రీరాములు నాయుడును పేరెంట్ డిపార్టుమెంటుకు సరెండర్ చేసింది. ఎంఎం నాయుడు గతంలో అసిస్టెంట్ కమిషనర్‌గా ఇక్కడ పనిచేశారు. విజయనగరం అసిస్టెంట్ కమిషనర్‌గా ఉన్న ప్రసాదరావు విశాఖ జోనల్ కమిషనర్‌గా బదిలీ కాగా, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శిగా విధులు నిర్వమిస్తున్న సిహెచ్ తిరుమలరావు విజయనగరం అసిస్టెంట్ కమిషనర్‌గా వస్తున్నారు.

బొబ్బిలి కమిషనర్ ఎస్.శ్రీనివాసరావుకు విశాఖ జివిఎంసి డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ అయ్యింది. అక్కడ డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎల్. రామలక్ష్మి బొబ్బిలి కమిషనర్‌గా నియమితులయ్యారు. పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడుకు రాజాం కమిషనర్‌గా బదిలీ అయ్యింది. ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన డిటివి కృష్ణారావుకు గుడివాడ మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ అయ్యింది.

రాజ్యాంగ స్ఫూర్తితో కలిసి పోరాడుదాం

కార్మిక, కర్షక, రైతు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



జాతీయ జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎల్ఐసి యూనియన్ నాయకులు ఎం.శ్రీనివాస

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగం స్ఫూర్తితో పోరాడాలని కార్మిక, కర్షక రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చ, ట్రేడ్ యూ౦యన్ల ఐక్యవేదిక దేశ వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం రైతు కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఇన్సూరెన్స్ యూనియన్ నాయకులు ఎం.శ్రీనివాస జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ బాలాజీ మార్కెట్, ఎన్‌సిఎస్, కన్యకా పరమేశ్వర కోవెల, ఎంజి రోడ్డు, కోట, బాలాజీ జంక్షన్ మీదుగా ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర ముగిసింది. ఈ సందర్భంగా ఎం.శ్రీనివాస మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలైన స్టీల్ ప్లాంట్, రైల్వే, ఎల్ఐసి, టెలికం వంటి సంస్థలను ప్రైవేట్ కరణ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేకుండా మోసం చేసిందన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం సెక్యులరిజాన్ని దెబ్బతీస్తూ మెజార్టీ పేరు మీద పెద్ద ఎత్తున మతోన్మాదాన్ని పెంచే విధంగా పరిపాలన చేస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లక్షా 50వేల మంది ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రైతులను ఆదుకునేందుకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఎరువులు పురుగు మందులు సబ్సిడీ ద్వారా అందించాలని, ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సులు ప్రకారం 50శాతం పెట్టుబడి నిధి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బైక్ ర్యాలీలో సిఐటియు ప్రధాన కార్యదర్శి కె.సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి, బి.సుధారాణి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎ. జగన్మోహన్, బి.రమణ, నగర ఉపాధ్యక్షులు ఆర్.శంకర్రావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షుడు ఆదినారాయణమూర్తి, చల్లా జగన్, ఐద్వా జిల్లా కార్యదర్శి పి. రమణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్, కౌలు రైతు సంఘం నాయకులు రాకోటి రాములు, పైడిపునాయుడు, రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమురెడ్డి లక్ష్మి నాయుడు, రైతు సంఘం అమర్ భవన్ జిల్లా కార్యదర్శి డి.అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం అమర్‌భవన్ జిల్లా కార్యదర్శి పురం అప్పారావు, రైతు నాయకులు పైడ్రాజు, బంగారు నాయుడు, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు. **బొబ్బిలి :** కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, కనీస పింఛను రూ.9వేలు ఇవ్వాలని, 4లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని ఎన్టీఆర్ బొమ్మ సెంటర్లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలం, ఇఫ్టూ నాయకులు పిల్లా లక్ష్మణరావు, ఎఐటియుసి నాయకులు శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకర్రావు, పెన్షనర్స్ సంఘం నాయకులు తాళ్లపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. **పూసపాటిరేగ :** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యాన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బచ్చల సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా మోసగిస్తుందన్నారు. దేశ సమైక్యతకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ర్యాలీలో హేచరీస్ యూనియన్ నాయకులు జి.సూర్యనారాయణ, జి.పెంటరాజు, సత్యనారాయణ, రామానాయుడు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. **గరివిడి :** మోడీ విధానాలకు వ్యతిరేకంగా గరివిడిలో సిఐటియు ఆధ్వర్యా ర్యాలీ నిర్వహించారు. ఆ సంఘం నాయకులు టివి రమణ, ఎ.గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.





గరివిడిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు ; బొబ్బిలిలో నిరసన చేపడుతున్న కార్మిక, రైతు సంఘాల నాయకులు

ప్రతిభావంతులకు సేవా పతకాలు

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లా పోలీసుశాఖలో ప్రతిభావంతంగా పని చేస్తున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిజి కమాండేషన్ డిస్క్ అవార్డులను పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి చేతులమీదుగా అందజేశారు. పోలీసుశాఖలో ప్రతిష్టాత్మకంగా భావించే పోలీసు సేవా, ఉత్తమ సేవా, ఆంత్రిక్ సురక్ష సేవాపతక్ పతకాలు పొందిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్‌పి ఎం.దీపిక, అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఎఆర్ డిఎస్‌పి ఎం.ఎం.సోల్మన్ ఇతర పోలీసు అధికారులు అభినందించారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పని చేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభిలషించారు.

డిజి కమండేషన్ డిస్క్ అవార్డులు అందుకున్న వారిలో ఎస్‌సి ఎస్‌టి సెల్ డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు, డిసిఆర్‌బి సిఐ బి.వెంకటరావు, సిసిఎస్ ఎఎస్ఐ ఎ.గౌరీశంకర్, హెచ్‌సి బి.శ్రీనివాసరావు, వన్‌టౌన్ కానిస్టేబుల్ జి.హేమంత్‌కుమార్, 2వ పట్టణ కానిస్టేబుల్ ఎం.వాసు, బొబ్బిలి కానిస్టేబుల్ ఆర్.గౌరినాయుడు, పెదమానాపురం కానిస్టేబుల్ పి.చిన్నమ్ములు, రాజాం కానిస్టేబుల్ వి.వెంకటరమణ, ఆర్ఎ వలస కానిస్టేబుల్ పి.శివ ఉన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్పెషల్ బ్రాంచి సిఐ కె.కె.వి.విజయనాధ్ ఉత్తమ సేవాపతకం, దిశా పోలీసుస్టేషన్ డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావుకు సేవాపతకం, ట్రాఫిక్ ఎఎస్ఐ కె.నూకరాజు, ఎఆర్ హెచ్‌సి ఎల్.వెంకటరమణ, డిటిసి కానిస్టేబుల్ ఎం.వెంకట రామ సింహాచలం సేవా పతకాలు అందుకున్నారు. తీవ్రవాద కార్యకలాపాల నిరోధించుటలో సమర్ధవంతంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రదానం చేసే ఆంత్రిక్ సురక్ష సేవాపతకం -2020 గాను ఎఆర్ ఎఎస్ఐ వి.కుమారస్వామి, పిసి ఎన్.వెంకటేశ్వరరావు, పి.సూరిబాబు, కె.బంగారి, పి.నాగరాజు, ఎఆర్ పిసి ఉన్నారు.




డిఎస్‌పి శ్రీనివాసరావు, కానిస్టేబుల్ రామసింహాచలానికి సేవా పతకాలను అందజేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

ఎన్నికల శంఖారావానికి సిద్ధం

- వైసిపి శ్రేణుల్లో ఉత్సాహం
- ఆర్‌టిసి బస్సులన్నీ సంగివలస వైపే
- 235 బస్సులు తరలింపు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఎన్నికలకు 'సిద్ధం' పేరిట భీమిలి మండలంలో నిర్వహిస్తున్న వైసిపి సభకు ఆ పార్టీ నాయకులు, ముఖ్యకార్యకర్తలు సర్వం సిద్ధమయ్యారు. ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో వెళ్లేందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకున్నారు. మొత్తం ఐదు డిపోల నుంచి 235 బస్సులను సభకు కేటాయించినట్టుగా సమాచారం. ముఖ్యంగా పార్టీ తరపున ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేశారు. సార్వత్రిక ఎన్నిల సమర శంఖారావం మోగించేందుకు 'సిద్ధం' పేరిట విశాఖ జిల్లా భీమిలి మండలం, సంగివలస సమీపంలోని అనిట్స్ కళాశాల మైదానంలో శనివారం వైసిపి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. సభలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సన్నద్ధతపై కీలక ప్రసంగం చేయనున్నారు. ఈనేపథ్యంలో



ఉత్తరాంధ్రలోని ప్రతి గ్రామంలోని నాయకులు, ముఖ్య కార్యకర్తలు కదిలి రావాలని ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఈనేపథ్యంలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలోని నాయకులు అందుకనుగుణంగా నాయకులు, కార్యకర్తల ప్రయాణ ఏర్పాట్లు, భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. విజయనగరం, ఎస్.కోట డిపోల నుంచి 100 ఆర్టీసి బస్సులను సాలూరు, రాజాం, బొబ్బిలి నియోజకవర్గాలకు కేటాయించారు. పార్వతీపురం డిపో నుంచి 55, పాలకొండ డిపో నుంచి 45, సాలూరు డిపో నుంచి 35 బస్సులను వైసిపి సభకు కేటాయించారు. ఈ బస్సులన్నీ పాలకొండ, కురుపాం, పార్వతీపురం నియోజకవర్గాల కార్యకర్తలకు అందుబాటులో పెడతారని సమాచారం. బస్సులతోపాటు కార్లు, టాటామేజిక్స్, ఆటోలు కూడా కొన్ని గ్రామాలు, పట్టణాల నుంచి బయలుదేరుతాయని తెలిసింది. ముఖ్యంగా ఆర్టీసి బస్సుల భారం నాయకులపై పడకుండా పార్టీ రాష్ట్ర కేంద్రం చూస్తుందని పలువురు నాయకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో వైసిపి నాయకులు, క్రియాశీలక కార్యకర్తల్లో నూతనోత్తేజం కనిపిస్తోంది. పార్వతీపురం నియోజకవర్గంలోని ప్రతి సచివాలయం నుంచీ 40నుంచి 50మందికి తగ్గకుండా తరలించేందుకు సన్నాహాలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఆదేశించినట్టు సమాచారం. పాలకొండ నియోజకవర్గం నుంచి మండలాలవారీగా 5వేల మందిని తీసుకురావాలని పార్టీ రాష్ట్ర కేంద్రం టార్కెట్ ఆదేశించినట్టు సమాచారం. ఇటు సభకు దగ్గరగావున్న విజయనగరం, ఎస్.కోట, నెల్లిమర్ల నియోజకవర్గాల నుంచి ఎక్కువ మందిని హాజరుపర్చేందుకు జిల్లా పార్టీ నిర్ణయించింది. ఈ సభ ద్వారా కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేయాలని భావిస్తున్నారు. మిగిలిన నియోజక వర్గాల్లోనూ శక్తిమేర జనాన్ని బయలుదేరేంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రజాశక్తి
www.prajasakti.com

వెయిట్‌లిఫ్టింగ్‌లో సత్తాచాటిన నీరజ



కాంస్య పతకం సాధించిన నీరజ

ప్రజాశక్తి-నెల్లిమర్ల

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కొండవెలగాడ క్రీడాకారిణి బాలి నీరజ సత్తాచాటి, కాంస్య పతకం సాధించింది. ఈ నెల 19 నుంచి తమిళనాడులో జరుగుతున్న పోటీల్లో నీరజ.. 40 కిలోల విభాగంలో స్నాచ్ 52, క్లీన్ జర్క్ 62 కిలోలు.. మొత్తం 114 కిలోల బరువెత్తి మూడో స్థానంలో నిలిచింది. నీరజను జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లాన లక్ష్మీనాగేంద్ర, సెక్రటరీ, కోచ్ చల్లా రాము, రాష్ట్ర నాయకులు లక్ష్మి, దినేష్‌బాబు, బి.వెంకటరామయ్య అభినందించారు.

9 ఎక్స్‌లెన్స్ కేంద్రాలు ప్రారంభం

నెల్లిమర్ల : సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో తొమ్మిది ఎక్స్‌లెన్స్ కేంద్రాలను వైస్ ఛాన్సలర్ ప్రశాంత్ కుమార్ మహంతి ప్రారంభించారు. శనివారం విశ్వవిద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎక్స్‌లెన్స్ కేంద్రాలు విద్యార్థులకు మంచి వేదికగా ఉంటాయన్నారు. పరిశోధనలు చేయడానికి, పేటెంట్ పొందడానికి, పరిశోధన పత్రాల ముద్రణకు, నూతన ఆవిష్కరణలకు మంచి వేదిక వంటిదన్నారు. అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్.ఎస్.వర్మ, ఐక్యూఎసి డీన్ పిఎస్‌వి రమణారావు, డీన్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ సన్నీ డియోల్, డీన్ మురళీ, ఎన్.సి.సి. ఆఫీసర్ ఎ.సతీష్, డాక్టర్ పుష్పలత పాల్గొన్నారు.

ప్రజాగ్రహానికి గురైన వైసిపి నాయకులు

చీపురుపల్లి : వైసిపి నాయకులు పూర్తిగా ప్రజాగ్రహానికి గురయ్యారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. ప్రజల తిరుగుబాటు గ్రహించే జగన్మోహన్ రెడ్డి అధికారం నుండి దిగిపోతానని అంటున్నారుని తెలిపారు. వైసిపి పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని చెప్పారు. దళితులకు ఉపయోగపడే బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని రద్దు చేయాలని వైసిపి నాయకులు సుప్రీంకోర్టుకు వెళ్లడాన్ని దుయ్యబట్టారు. వైసిపి నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.

ఆసరా కాదు టోకరా

వేపాడ : అక్కచెల్లెమ్మలకు ఇస్తున్నది ఆసరా కాదని, అంతా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి టోకరా అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కెజిపాలెంలోని తన నివాసం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆసరా పథకం వల్ల ప్రయోజనం లేదని, దారుణమైన మోసంతో కూడిన పథకమని తెలిపారు. లెక్కలేని హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు దారుణమైన అన్యాయం చేశారని చెప్పారు.

అంగన్వాడీల పోరాటం స్ఫూర్తిదాయకం

జామి : 42 రోజుల పాటు అంగన్వాడీలు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారావు, ఉపాధ్యాయులు అనురాధ కొనియాడారు. మండల కేంద్రంలోని అల్లువీధి పరిధిలో మూడు అంగన్వాడీల్లోని టీచర్లు, ఆయాలను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యాన సన్మానించారు. కార్యక్రమంలో సుజాత, భారతి, అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, నారాయణమ్మ, పైడి దేవి, సహాయకులు వెంకటలక్ష్మి, రమణమ్మ, గాయత్రి పాల్గొన్నారు.

29న కార్మిక అమర వీరుల సంస్మరణ సభ

నెల్లిమర్ల : ఈ నెల 29న నిర్వహించే జ్యూట్ కార్మిక అమర వీరుల 30వ సంస్మరణ సభ జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కె.అప్పలసూరి కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జరజాపుపేట అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించి, నెల్లిమర్ల అమర వీరుల స్మారక భవనంలో సంస్మరణ సభ నిర్వహిస్తామని చెప్పారు.

సిఎం సభకు తరలిరావాలి

భోగాపురం : భీమిలిలో శనివారం జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభకు పార్టీ సభ్యులంతా హాజరుకావాలని వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్య నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు, పార్టీలో వివిధ హోదాల్లో ఉండే వారంతా హాజరుకావాలని ఆయన కోరారు.

ఇళ్ల స్థలాలివ్వాలని మాజీ సైనికుల వినతి

బొబ్బిలి : మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని మాజీ సైనిక ఉద్యోగుల సంఘం నాయకులు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడును కోరారు. వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.అప్పారావు, అధ్యక్షులు రెడ్డి దామోదర్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

మాజీ మంత్రి కోళ్ల సతీమణి పైడితల్లమ్మ మృతి

లక్కవరపుకోట : మాజీ మంత్రి కోళ్ల అప్పలనాయుడు సతీమణి కోళ్ల పైడితల్లమ్మ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. వయసు పైబడటంతో అనారోగ్యం కారణంగా వారం కిందట విశాఖలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో ఆమె శుక్రవారం మరణించారు. ఆమెకు కుమారుడు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్. ఆమె కోడలు.. మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి. స్వగ్రామైన కాసాపేటలో నిర్వహించిన అంత్యక్రియలకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నాయకులు హాజరయ్యారు.

జగన్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం

విజయనగరం కోట : వైఎస్ జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అదితి గజపతిరాజు అన్నారు . శుక్రవారం అశోక్ బంగ్లాలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఓడిపోతాడన్న విషయం జగన్‌కు స్పష్టంగా తెలిసిపోయిందని, అందుకే 2024 ఎన్నికల్లో ఓడిపోతే హ్యాపీ గా దిగిపోతానని చెప్తూ తన ఓటమిని ముందుగానే అంగీకరించారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు పి.లక్ష్మీ వరప్రసాద్, బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, వి.శ్రీనివాసరావు, రాజేష్ బాబు పాల్గొన్నారు.

మరిడిమాంబ జాతర ప్రారంభం

వేపాడ : మండలంలోని బల్లంకి గ్రామంలో మరిడిమాంబ జాతర శుక్రవారం ప్రారంభమైంది. సర్పంచ్ వరలక్ష్మి, ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన నిర్వహించిన జాతరలో బండ్ల వేషాలు, బండి ప్రభ ఏర్పాటుచేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతరకు వచ్చే జనాలను దృష్టిలో పెట్టుకుని శృంగవరపుకోట డిపో నుంచి ప్రత్యేకంగా సర్వీసులు ఏర్పాటు చేశారు. శృంగవరపుకోట సిఐ, వల్లంపూడి ఎస్ఐ ఆధ్వర్యాన బందోబస్తు ఏర్పాటుచేశారు.

28న ఉచిత దంత వైద్య శిబిరం

రామభద్రపురం : రామభద్రపురంలోని క్వీన్స్ ఎన్ఆర్ఐ హాస్పిటల్ ఆవరణలో ఈ నెల 28న ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి యాజమాన్య ప్రతినిధి వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. దంతాలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రికెట్ కిట్ అందజేత

భోగాపురం : మండల స్థాయిలో రాణించిన ఆడుదాం ఆంధ్రా క్రికెట్ జట్టుకు సొంత సొమ్ముతో రావాడ సర్పంచ్ ఎ.పైడినాయుడు.. శుక్రవారం క్రికెట్ కిట్ అందజేశారు. మండలంలోని రావాడ గ్రామానికి చెందిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలకు ఇటీవల ఎంపికయ్యారు.


క్రికెట్ జట్టుకు నగదు బహుమతి

మెరకముడిదాం : నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచిన బైరిపురం క్రికెట్ జట్టుకు స్వగ్రామంలో శుక్రవారం ఘన స్వాగతం లభించింది. బైరిపురం గ్రామ సచివాలయ ప్రాంగణంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ పప్పల విజయకుమారి, ఉప సర్పంచ్ పప్పల క్రిష్ణమూర్తి.. క్రికెట్ జట్టుకు రూ.10 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కందుల పార్వతి పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు



మెప్మా పీడీ సుధాకర్‌రావు | డిఆర్‌డిఎ పీడీ కల్యాణచక్రవర్తి | డిఎస్ఒ మధుసూదనరావు | ఎపిఎంఐపి పీడీ లక్ష్మీనారాయణ | సిపిఒ బాలాజీ | జెడ్‌పి సిఇఒ రాజ్‌కుమార్ | ఇడి సుధారాణి | ఎస్‌డిసి సుదర్శనదొర



పిఆర్ ఎస్ఇ జిఎస్ఆర్ గుప్తా | ట్రాన్స్‌కో ఎస్ఇ లక్ష్మణరావు | ఇఇపిహెచ్ దక్షిణామూర్తి | ట్రెజరీ డిడి ఆర్ఎస్ కుమార్ | ఆర్అండ్‌బి ఎస్ఇ విజయరత్న | ఐ,పిఆర్ ఎడి రమేష్ | డిఎంహెచ్ఒ భాస్కరరావు | డిఎల్‌డిఒ నిర్మలాదేవి



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు కలెక్టర్ నాగలక్ష్మి ప్రశంసాపత్రాలు అందజేశారు. అందులో భాగంగా విజయనగరం ఆర్‌డిఒ సూర్యకళకు ప్రశంసాపత్రాన్ని అందించారు.





'గణ'తంత్ర వేడుకలు



జెండా వందనం చేస్తున్న జడ్జి ప్రధాన న్యాయమూర్తి సాయికళ్యాణచక్రవర్తి

ప్రజాశక్తి-విలేకర్ల బృందం

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. **విజయనగరం టౌన్, కోట...** నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద కమిషనర్ ఆర్. శ్రీరాములు నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, వైసిపి నగర్ అధ్యక్షుడు ఆశపు వేణు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి పాల్గొన్నారు. జెడ్‌పి కార్యాలయం వద్ద జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు. ●



బొబ్బిలి.. గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

జెఎన్‌టియులో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. వెంకటసుబ్బయ్య జెండా వందనం చేశారు. ● డిసిఎంఎస్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అవనాపు భావన జెండా ఎగురవేశారు. వైసిపి నాయకులు అవనాపు విక్రమ్, డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ సాయి కుమార్ పాల్గొన్నారు. ● ఫోర్టు సిటీ పాఠశాలలో చైర్మన్ కె.ఎ.పి. రాజు (శివ) ఆధ్వర్యాన గణతంత్ర వేడుకలు నిర్వహించారు. వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ డాక్టర్ రీయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ పాల్గొన్నారు. ● శ్రీచైతన్య పాఠశాలలో ప్రాంతీయ పర్యవేక్షకులు వి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్‌బాబు ఆధ్వర్యాన గణతంత్ర వేడుకలు జరిగాయి. ● తన నివాసం వద్ద డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చులయ యాదవ్ పాల్గొన్నారు. ● టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి అదితి గజపతి జెండా ఎగురవేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మండల అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలి నాయుడు పాల్గొన్నారు. ● బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జిఎం డి.దాలినాయుడు జెండా ఎగురవేశారు. ఎజిఎం జగదీష్, మురళీధర్, సబ్ డివిజన్ ఇంజినీర్ శారద, ఇయు జిల్లా కార్యదర్శి అలుగు వెంకటరావు పాల్గొన్నారు. ● జిఎస్ఆర్ కాంప్లెక్స్‌లో జనసేన నాయకులు గురాన అయ్యలు ఆధ్వర్యాన గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ● జొన్నవలస జెడ్‌పి పాఠశాలలో జరిగిన వేడుకల్లో లీడ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరావు పాల్గొన్నారు. జెడ్‌పిటిసి కెల్ల శ్రీనివాసరావు, ఎంపిపి మామిడి అప్పలనాయుడు పాల్గొన్నారు. ●జిల్లా ఆర్మ్డ్ రిజర్వు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్‌పి ఎం.దీపిక జెండాను ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ జెండాను ఎగురవేశారు. శార్వాణీ పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో ఎస్‌పి ఎం.దీపిక జాతీయ పతకాన్ని ఎగురవేశారు. **విజయ నగరం**



నెల్లిమర్ల.. గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న తహశీల్దార్, అధికారులు

లీగల్.. జిల్లా కోర్టు ఆవరణలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా జడ్జి బి సాయి కళ్యాణ చక్రవర్తి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అంతర్గత విభేదాలు, విచ్ఛిన్నకర శక్తుల చర్యలతో నిత్యం అశాంతి అభద్రతల మధ్య ప్రస్తుతం జీవనం సాగుతోందని, ఇటువంటి



జెండాను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

పరిస్థితుల్లో ప్రతీ ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా దేశ సౌభాతృత్వం , అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు జి.రజనీ,షేక్ సికిందర్ భాషా, ఎం మీనా దేవి, కె.నాగమణి, బిహెచ్ వి.లక్ష్మి కుమారి, బి.రమ్య, జిమ్మత్ బేగం పాల్గొన్నారు. **డెంకాడ..** నాతవలస టోల్ ప్లాజా వద్ద ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు చింతలవలస ఎపిఎస్‌పి బెటాలియన్‌లో కమాండెంట్ రాహుల్ దేవ్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో తహశీల్దార్ పి.ఆదిలక్ష్మి ఎంపిడిఒ స్వరూపరాణి, స్టేషన్ వద్ద ఎస్ఐ కృష్ణమూర్తి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆదినారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు,



గుర్ల.. గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు, నాయకులు

వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మునాయుడు పాల్గొన్నారు. **శృంగవరపుకోట** పట్టణంలో తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఒ శేషుబాబు, ఆర్‌టిసి డిపోలో మేనేజర్ రమేష్, ఎల్ఐసి కార్యాలయం వద్ద బ్రాంచ్ మేనేజర్, కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు శ్రీవాణి, స్టేషన్ వద్ద సిఐ మురళి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. **కొత్తవలస..** ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఎంపిడిఒ పద్మజ, డిటి రమేష్, స్టేషన్లో సిఐ చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎల్.విజయ, కోర్టు వద్ద మెజిస్ట్రేట్ విజయ్‌చంద్ర పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఎన్.గోపమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, వైస్ ఎంపిపి కర్రి శీను, సర్పంచ్ రామస్వామి, ఎంఇఒలు



వేపాడ.. విక్టరీ పాఠశాలలో విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన

జి.శ్రీదేవి, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. **వంగర..** తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద తహశీల్దార్ డి.ఐజాక్, ఎల్.త్రినాథరావు, వివేక్ మాస్టర్ మైండ్ పాఠశాల వద్ద ప్రిన్సిపల్ బెవర ఈశ్వరరావు జెండావిష్కరణ చేశారు. ఎంపిపి ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ, డిటి సుందరరావు, ఆర్ఐ మురళి, భగవతి చక్రపాణి నేతాజీ పాల్గొన్నారు. **లక్కవరపుకోట..** తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, ఎంపిడిఒ కె.రూపేష్ , పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గోపాలరావు, స్వామి వివేకానంద పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రసాదరావు, శ్రీచైతన్య పాఠశాలలో హెచ్‌ఎం ఎస్‌వి రమణ జాతీయ జెండాను ఎగురవేశారు. **బొబ్బిలి..** వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, కోర్టు వద్ద సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్, పోలీసు స్టేషన్లో సిఐ నాగేశ్వరరావు, సిహెచ్‌సిలో సూపరింటెండెంట్ శశిభూషణరావు, జనసేన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిరడ అప్పలస్వామి జాతీయ జెండాను ఎగురవేశారు. **బొబ్బిలిరూరల్..** తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ డి.రాజేశ్వరరావు ఆధ్వర్యాన నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే చినప్పలనాయుడు పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ రవికుమార్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మి పాల్గొన్నారు. **బొండపల్లి..** ఎంపిడిఒ, తహశీల్దార్, విద్యుత్తు కార్యాలయాల వద్ద ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్, తహశీల్దార్ ప్రసాదరావు, ఎఇ జి.శంకరరావు, స్టేషన్ వద్ద లెంక గోపీనాథ్, గొట్లాం గాయత్రి విద్యాసంస్థల వద్ద డైరెక్టర్ జి.ఎరుకు నాయుడు త్రివర్ణ పతాకాన్ని



గణతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి చల్ల చలంనాయుడు, జెడ్‌పిటిసి రాపాక సూర్యప్రకాశరావు పాల్గొన్నారు. **గుర్ల..** ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాలు, పిహెచ్‌సిలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయా అధికారులు జెండావిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, వైసిపి జిల్లా నాయకులు కెవి సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, డిఎల్‌డిఎ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, తహశీల్దార్ పద్మావతి, ఎంఇఒ భానుప్రకాశ్ పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ భాస్కరరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. **రేగిడి..** ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల్లో ఎంపిడిఒ శ్యామలకుమారి, తహశీల్దార్ బి



శృంగవరపుకోట.. జెండావందనం చేస్తున్న తహశీల్దార్, అధికారులు

సుదర్శన్ రావు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీనివాసరావు గణతంత్ర దినోత్సవ నిర్వహించారు. ఎంపిపి అప్పలనరసమ్మ పాల్గొన్నారు. **వేపాడ..** తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో తహశీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపిడిఒ ఉమ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ఎస్.అప్పలనాయుడు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సన్యాసినాయుడు, సర్పంచ్ ఎన్.వెంకట్రావు పాల్గొన్నారు. విక్టరీ పాఠశాలలో డైరెక్టర్ రాఘవ ఆధ్వర్యాన గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. **నెల్లిమర్ల..** తహశీల్దార్, ఎంపిడిఒ, నగర పంచాయతీ కార్యాలయాల వద్ద తహశీల్దార్ డి.ధర్మరాజు, ఎంపిడిఒ జి.రామారావు, కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అంబళ్ల సుధారాణి, నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజినీ, వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు, అంబళ్ల శ్రీరాములనాయుడు పాల్గొన్నారు. కొండవెలగాడ హైస్కూల్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆర్‌టిసి జోనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ పాల్గొన్నారు. **చీపురుపల్లి..** తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఎం.సురేష్ జాతీయ పతాకాన్ని



జెండా వందనం చేస్తున్న ఎస్‌పి దీపిక, పోలీసు అధికారులు

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, మంగళగిరి సుధారాణి, పతివాడ రాజారావులు పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ గిరిబాల, సర్కిల్ కార్యాలయంలో సిఐ ఉపేంద్ర జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి



చీపురుపల్లి.. జెండా వందనం చేస్తున్న ఎమ్‌పి బెల్లాన, అధికారులు

ఇప్పిలి వెంకటనర్సమ్మ, ఎస్ఐ కె.కిరణ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు. **జామి..** తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ వద్ద తహశీల్దార్ హేమంత్ కుమార్, ఎంపిడిఒ సతీష్, ఎస్ఐ వీర జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్‌పిటిసి సరయు, ఎంపిపి అరుణ, వైసిపి మండల కన్వీనర్ రవికుమార్ పాల్గొన్నారు. **మెరకముడిదాం..** తహశీల్దార్ కార్యాలయంలో డిటి గిరిధర్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం.రత్నం, బుదరాయవలస పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ లోకేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి తాడ్డి వేణుగోపాలరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్‌వి రమణరాజు, మాజీ జెడ్‌పిటిసి కోట్ల వెంకటరావు పాల్గొన్నారు. **భోగాపురం..** ఎంపిడిఒ, తహశీల్దార్



జామి.. జెండాను ఎగురవేస్తున్న తహశీల్దార్ హేమంత్

కార్యాలయాల్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కర్రోతు బంగార్రాజు, డిటి శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంఇఒ రమణమూర్తి, ఎఒ బంగారయ్య, ఎపిఎం ఆదిబాబు, ఎపిఎం రమణ, నాయకులు పడాల శ్రీనివాసరావు, భాను, సుందర హరీష్ పాల్గొన్నారు.




వంగర.. వివేక్ మాస్టర్ మైండ్ పాఠశాల వద్ద విద్యార్థులు నిర్వహించిన పిరియడ్ విన్యాసాలు

వృద్ధురాలు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-భోగాపురం

మండలంలోని రాజాపులోవ పంచాయతీ మహారాజుపేటలో వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ఒంటి మీద ఉన్న సుమారు ఆరు తులాలు బంగారం లేకపోవడంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఎస్ఐ సూర్యకుమారి కథనం ప్రకారం... మహారాజుపేట గ్రామానికి చెందిన ముద్దాడ అప్పయ్యమ్మ (65) భర్త చనిపోవడంతో ఒంటరిగానే నివశిస్తోంది. ఆమె కుమార్తెకు వివాహం జరిగి విశాఖలో ఉంటుంది. గురువారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఏం జరిగిందో తెలియదు కానీ స్నానపుగదిలో ఆమె చనిపోయి ఉంది. ఇది గమనించిన స్థానికులు వెంటనే ఆమె కుమార్తెతోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కుమార్తె వచ్చి చూసేటప్పటికి అప్పయ్యమ్మకు ఎటువంటి గాయాలు లేవు. ఒంటిపై ఉన్న గొలుసు, బంగారు గాజులు కనబడలేదు. దీనిపై అనుమానం వ్యక్తం చేసి ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఆమె ఇంటి చుట్టుపక్కల కూడా యువకులు అద్దెకు నివశిస్తుండడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోస్టుమార్టం నివేదిక వస్తే గాని పూర్తి వివరాలు తెలియవని పోలీసులు తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ఎన్నికల కాల్‌సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-కొత్తవలస

నియోజకవర్గంలో వైసిపి ఎన్నికల కాల్ సెంటర్‌ను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు. శుక్రవారం కొత్తవలసలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్ ఆధ్వర్యంలో దీనికి శ్రీకారం చుట్టారు. తొలుత రిపబ్లిక్ డే సందర్భంగా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎగుర వేశారు. అనంతరం వైసిపి, నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఎన్నికలకు సిద్ధం కావాలని, మళ్ళీ జగనన్నను సిఎం చేసే వరకూ ప్రతి ఒక్కరూ అహర్నిశలు కష్టపడాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వేచలపు చిన్న రామునాయుడు, ఎంపిపిలు నీలంశెట్టి గోపమ్మ, గేదెల శ్రీనివాసరావు, సబ్బవరపు అరుణ, జెడ్‌పిటిసిలు తూర్పాటి వరలక్ష్మి, గొర్లె సరయు, ఎస్.అప్పారావు, వైస్ ఎంపిపిలు కర్రి శ్రీను, ఆవాల శ్యామల, సీనియర్ నాయకులు గొరపల్లి శివ, ఒబ్బిన నాయుడు, సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, గుమ్మడి సత్యనారాయణ, మూకల కస్తూరి, బొంతల వెంకటరావు, బోధల సురేష్, పి.చెల్లయ్య పాల్గొన్నారు.